85)మలహరి

ప॥ ఈహీ శ్రీహరిగంటే యింత లేదుగా వట్టి- । దాహపుటాసల వెఱ్ఱి దవ్వు టింతేకాకా॥

చ॥ పలుమారు నిందరిని భంగపడి వేడేది । యిలపై దేహముపెంచేయిందు కింతేకా।
కలికికాంతలచూపుఘాతలకు భ్రమసేది । చెలగి మైమఱచేటిచేత కింతేకా॥

చ॥ పక్క్న జన్మాలనెల్లా బొటువడేదెల్లాను । యెక్కడో సంసారాన కింద కింతేకా।
వొక్కరి గొలిచి తిట్టు కొడిగట్టే దెల్లాను । చక్కుముక్కునాలికపైచవి కింతేకా॥

చ॥ గారవాన ధనములు గడియించేదెల్లాను । ఆరయ నాదని వీగేయందు కింతేకా।
చేరి శ్రీవేంకటపతి సేవకు జొరనిదెల్లా । ఖారపుగర్మపుబాధ బట్టువడికా॥